బిచ్కుంద మున్సిపాలిటీ అయ్యేనా..!

- ప్రతిపాదనలకే పరిమితం
- పంచాయతీగా ఉండాలంటున్న ఈజీఎస్ కూలీలు
- మున్సిపాలిటీ చేయాలంటున్న వ్యాపారస్తులు

బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద జీపీని మున్సిపాలిటీ చేయాలని కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు మున్సిపాలిటీ కోసం కావాల్సిన అన్ని తీర్మానాలు తయారు చేసి ప్రభుత్వానికి ఫిబ్రవరి 26న నివేదిక సమర్పించారు. ఆరు నెలలు కావస్తున్నా తీర్మానాలు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. అయితే జీపీగా ఉంటే ఉపాధి హామీ పనులతో కూలీలకు స్థానికంగా ఉపాధి లభిస్తుందని మున్సిపాలిటీ అయితే ఉపాధి హామీ పథకం వర్తించదని దీంతో కూలీలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అయితే అభివృద్ధి, వ్యాపారం పెరుగుతుందని ప్రజా ప్రతినిధులు చొరవతీసుకొని మున్సిపాలిటీ చేయాలని మరో వైపు వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు. జుక్కల్ నియోజక వర్గంలో ఒక్కటి కూడా మున్సిపాలిటీ లేదు బిచ్కుంద మున్సిపాలిటీ కోసం అన్ని విధాల అర్హత ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అయితే మున్సిపాలిటీ అయితే ఐదేళ్ల ఉపాధి హామీ పథకం నడిచేలా ప్రజాప్రతినిధులు ప్రత్యేక అనుమతి తీసుకోవాలని కూలిలు కోరుతున్నారు.

పంచాయతీగా ఆవిర్భవించి 76 ఏళ్లు..

బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలాలు గతంలో మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలో ఉండేవి 1948లో


బిచ్కుంద గ్రామ పంచాయతీ కార్యాలయం

బిచ్కుంద పంచాయతీ సమితిగా ఏర్పాటైంది. నేటికి 76 ఏళ్లవుతోంది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా తెలుగు భాషా ప్రాతిపదికన 1958లో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ మండలాలను తెలంగాణ నిజామాబాద్ జిల్లాలో విలీనం చేశారు. నాటి నుంచి నేటి వరకు 76ఏళ్ల నుంచి అభివృద్ధిలో బిచ్కుంద జీపీ ఒడిదుడుకులు ఎదుర్కొంటూ గ్రామ పంచాయతీగా ప్రజలకు అరకొర మౌలిక వసతులు కల్పిస్తూ సేవలందిస్తోవంది. 17 వేల జనాబా 16 వార్డు సభ్యులు, 4 ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

ఉపాధి కోల్పోతాం



బిచ్కుంద అభివృద్ధి కోసం ఉపాధి కూలీలు అభ్యంతరం తెలపడం లేదు. మున్సిపాలిటీ అయితే వేసవిలో ఉపాధి పథకం వర్తించదు. మున్సిపాలిటీ అయితే ఐదేళ్ల ఈజీఎస్ పథకం వర్తించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో అనుమతి తీసుకురావాలని కోరుతున్నాము.

– అంబయ్య, ఉపాధి కూలీ, బిచ్కుంద

మున్సిపాలిటీతో వేగంగా అభివృద్ధి



మున్సిపాలిటీ అయితే ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తాయి. రోడ్లు, డ్రెయినేజీ ఇతర ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయి. వేగంగా అభివృద్ధి చెందడంతో పాటు వ్యాపార లా వాదేవీలు పెరుగుతాయి. ఏళ్ల నుంచి మున్సిపాలిటీ కోసం ఎదురుచూస్తున్నాం. జీపీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీగా అనుమతి రావాలని కోరుతున్నాం.

– గణేశ్ కుమార్, కిరాణ వ్యాపారి, బిచ్కుంద

అవయవదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

భిక్కనూరు : అవయవదానం ద్వారా మరో నలుగురికి ప్రాణదానం చేయవచ్చని భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ మానవ హక్కుల కమిటీ, సిద్ధరామేశ్వర ట్రస్ట్ విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ అవయవదాన దినోత్సవంలో భాగంగా ఆయన మాట్లాడారు. మొట్టమొదట జిల్లాలో కామారెడ్డికి చెందిన గరిపల్లి కృష్ణమూర్తి కుమార్తె సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మాధురి లక్ష్మి రోడ్డు ప్రమాదంలో కోమాలోకి వెళ్లి బ్రెయిన్ డెడ్ అవడంతో వారి కుటుంబీకులు అవయవదానం చేశారన్నారు. దోమకొండకు చెందిన నిఖిల్ కుటుంబీకులు, పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన శారద, మెట్టు ప్రవీణ్ కుటుంబీకులు వీరి అవయవాలను దానం చేయడం వల్ల పదహారు మందికి ప్రాణభిక్ష పెట్టారన్నారు. అవయవదానం గురించి సదస్సులో ప్రభుత్వ జీవన్‌దాన్ ట్రస్ట్ ప్రతినిధి మాలోత్ మహిపాల్ ప్రజలకు అవగాహన కల్పించారు. అవయవదానం చేసిన గరిపల్లి మాధురిలక్ష్మి తండ్రి కృష్ణమూర్తిని, నిఖిల్ కుటుంబీకులను, మెట్టు ప్రవీణ్ కుటుంబీకులను సన్మానించగా వారు కన్నీటిపర్యంతమయ్యారు. కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్ దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో ఎల్లయ్య జాతీయ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు మైపాల్, విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి,రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా సమన్వయకర్త బాల్, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ మనోజ్ పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్యానారాయణ, సిద్ధరామేశ్వర ట్రస్టు ప్రతినిధులు సురేష్‌రెడ్డి తదితరులున్నారు.


అవయవదాతల కుటుంబాలను సన్మానిస్తున్న ఆలయ ట్రస్ట్, విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం

అవయవదానానికి అంగీకారం

భిక్కనూరు : ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సులో అవవయదానం చేయడానికి మంగళవారం పలువురు ముందుకొచ్చారు. వీరిలో సీఐ సంపత్, కాచాపూర్ గ్రామానికి చెందిన జంగం బాలప్రకాశ్, బొమ్మల స్వామి-స్వాతి, భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన పబ్బ కిరణ్, బత్తుల గంగారాం, ఆకుల ప్రవీణ్, కమ్మరి నాగరాజు-సౌజన్య, గురిగంటి నర్సింలు-రజని, జోర్రిగల లక్ష్మీనారాయణ రామాయంపేటకు చెందని రజనితో పాటు 2000-2001 ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. అలాగే అవయవదానం చేసిన మెట్టు ప్రవీణ్ కుటుంబానికి దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ మంగళవారం రూ. 5 వేల ఆర్థికసాయం చేశారు.

బాల్యవివాహాలను అరికడదాం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో బాల్యవివాహాలు జరిగితే అధికారులకు సమాచారం అందించాలని ఎస్సై మహేష్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, సైబర్‌క్రైం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

ఇష్ట కార్యసిద్ధి హనుమాన్‌కు శ్రావణ పూజలు



కామారెడ్డి అర్బన్ : శ్రావణ మంగళవారం సందర్భంగా స్థానిక ఆర్‌బీ నగర్ ఇష్టకార్య సిద్ధిహన్‌మాన్ ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సూర్యకాంతరావు, రామకృష్ణశర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు బాలకిషన్, చారి, నిత్యానందం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భగలాముఖి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో భగలాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ తెలిపారు. శ్రావణమాసంలోని అష్టమిని పురస్కరించుకుని బగళాముఖి అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్, సతీష్, శివరాజ్, రేవంతప్ప, సాయినాథ్, లింగం, బాలకిషన్, వెంకటేశం తదితరులున్నారు.

విశ్వనాథేశ్వరాలయంలో శ్రావణ భజనలు



కామారెడ్డి అర్బన్ : శ్రావణమాసం సందర్భంగా స్థానిక విద్యానగర్ విశ్వనాథేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి భజనలు నిర్వహించారు. రామారెడ్డికి చెందిన శివరామ భజన మండలి బృందం భజనలు చేసింది. విశ్వనాథేశ్వరస్వామి ఆలయం తరపున ఆర్గనైజింగ్ కార్యదర్శి జులూరి గంగాధర్ భజన మండలి అధ్యక్షుడు, హార్మోనియం, డోలక్ కళాకారులు వడ్ల నాగభూషణం, చంద్రశేఖర్, ఇప్పకాయల నర్సయ్య, సంగమేశ్వర్, ప్రేంసాగర్‌లను అభినందించారు.

రుణమాఫీ రాని రైతుల వివరాలివ్వాలి



ఎల్లారెడ్డి : రుణమాఫీ కాని రైతులు వారి పూర్తి వివరాలను ఏఈవోలకు అందించాలని మండల వ్యవసాయ అధికారి హరీష్‌కుమార్ అన్నారు. రుణమాఫీ కాని రైతులు వారి పట్టాపాసు పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు వివరాలను వారికి సంబంధించిన ఏఈవోలకు అందించాలని అయన అన్నారు. రైతులు వారి పరిధిలో ఉన్న రైతు వేదికల్లో ఏఈవోలకు పూర్తి సమాచారాన్ని అందించి రుణమాఫీని పొందాలని అన్నారు.

ఆయుర్వేదంతో వ్యాధులకు ఉపశమనం



భిక్కనూరు : ఆయుర్వేద మందులతో దీర్ఘకాల వ్యాధులకు ఉపశమనం లభిస్తుందని భిక్కనూరు ఆయుర్వేద వైద్యుడు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆయూష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మాట్లాడారు. 194 మంది రోగులకు చికిత్స అందజేశారు. ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్, ఫార్మసిస్ట్ రమణి, నర్సింగ్ ఆర్డర్ మోహమూద్ బేగ్, జీపీ ఈవో మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతి

బాన్సువాడ : బాన్సువాడ మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో మంగళవారం ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నైటింగల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణవేణి, వైద్య సిబ్బంది ఉన్నారు.


ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటం వద్ద సిబ్బంది నివాళులు

ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'


లింగంపేటలో జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న బీజేవైఎం నాయకులు


సదాశివనగర్‌లో..


పట్టణంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళి


బీబీపేటలో జెండాల ఆవిష్కరణ


భిక్కనూరులో..


బీర్కూర్‌లో..


రాజంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ తీశారు. గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులున్నారు.

బీబీపేట : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు మహాత్ముల విగ్రహాలను కడిగి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి, భూం రావు, రమేశ్ రెడ్డి, మోహన్ రాజ్, కటికె రమేశ్, జైపాల్ రెడ్డి, వంకాయల రవి, సాయిలు పాల్గొన్నారు.

భిక్కనూరు : ప్రధాని మోదీ పిలుపు మేరకు పంద్రాగస్టు సందర్భంగా భిక్కనూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఉన్న జాతీయ నేతల విగ్రహాలను బీజేపీ నేతలు మంగళవారం శుభ్రం చేశారు. కార్యక్రమాల్లో బీజేపీ నేతలు గణేష్‌రెడ్డి, ఆనంద్, సిద్దు బస్వారెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాన్సువాడ : బీర్కూర్‌లో మంగళవారం బీజేపీ నాయకులు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు సాయికిరణ్, యోగేష్, బీర్‌గొండ ఉన్నారు.

కామారెడ్డి టౌన్ : స్వాతంత్ర సమరయోధులను ప్రతీ ఒక్కరు స్మరించుకుని దేశభక్తి చాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్‌జైన్ అన్నారు. సుభాష్‌రోడ్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రం చేసి రంగులేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, నరేందర్,సంతోష్‌రెడ్డి తదితరులున్నారు.

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు శుద్ధి చేసి వారికి నివాళులు అర్పించారు.

మైనారిటీ కళాశాల తనిఖీ



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం దేవునిపల్లి వాసవీకాలనీలోని తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాలను మంగళవారం మైనారిటీ జిల్లా సంక్షేమాధికారి దయానంద్, రీజినల్ సమనయకర్త కిరణ్‌గౌడ్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కళాశాల విద్యార్థులతో కలసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇంతియాజ్ అలీ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి



రామారెడ్డి : గర్భిణులు జాగ్రత్తలు పాటించాలని రామారెడ్డి వైద్యాధికారి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రామారెడ్డి ప్రభుత్వ దవాఖానాలో గర్భిణీలకు పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి సురేశ్ 30 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించామన్నారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సూపర్ వైజర్ భీం తదితరులున్నారు.

కొనసాగుతున్న పారిశుధ్యం పనులు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని ఒంటర్‌పల్లి, లింగంపేటతో పాటు పలు గ్రామాల్లోని వీధుల్లో మంగళవారం పారిశుధ్యం పనులు మండల ప్రత్యేకాధికారి రాజు పరిశీలించారు. వీధుల్లోని మురికి కాల్వల్లో పేరుకుపోయిన పూడిక తీత, పిచ్చి మొక్కలను తొలగించి, మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, కార్యదర్శులు, గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి : గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహణపై పగడ్బందీ చర్యలు తీసుకోవాలని రామారెడ్డి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రాజేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం రామారెడ్డి మండలంలోని రెడ్డి పేట, జగదంబ తండా గ్రామాల్లో ఎంపీడీవో తిరుపతిరెడ్డితో కలిసి పర్యటించారు. పనులను సక్రమంగా నిర్వహిస్తే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను, ప్లాంటేషన్ పనులను, వైకుంఠధామం నిర్వహణను పరిశీలించారు.


ఒంటర్‌పల్లిలో పనులను పరిశీలిస్తున్న అధికారులు

సుందరీకరణ పనుల పరిశీలన



బాన్సువాడ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సుందరీకరణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పరిశీలించారు. గాంధీచౌక్ సుందరీకరణ పనులు, ఎల్లయ్య చెరువు కట్టపై మొక్కలు నాటడం, కంచెల ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఎల్లయ్య చెరువు కట్టపై వందలాది మొక్కలను నాటి పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయనున్నామన్నారు. కౌన్సిలర్ నందు, నార్ల ఉదయ్, సిబ్బంది సతీష్, హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి



భిక్కనూరు : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళ సాధికారత జిల్లా కో-ఆర్డినేటర్ శిరీష అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు మహిళా చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాయన్నారు. ఈ కార్యక్రమలో సిబ్బంది, శారద, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి



బాన్సువాడ రూరల్(బాన్సువాడ) : జీపీల్లో జరిగిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మంగళవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. మండలంలోని 25 జీపీల్లో దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు తృప్తి ప్రసాద్, బీజేపీ రూరల్ అధ్యక్షుడు దత్తు, ఓబీసీ రూరల్ అధ్యక్షుడు హన్మాండ్లు ఉన్నారు.

బాలవికాస్ వాటర్ ప్లాంట్ కమిటీ ఎన్నిక


మధుసూదన్ రెడ్డి

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మోతె గ్రామానికి చెందిన బాల వికాస్ వాటర్ ప్లాంట్ అధ్యక్షుడిగా గున్‌రెడ్డి మధుసూదన్‌రెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. మంగళవారం వాటర ప్లాంట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి మేడి సాయిలు, సభ్యులు పొగాల స్వామి, ధారవత్ రంగస్, ఏలేటి సంజీవరెడ్డి, పందిరి రాములు, ద్యామని లక్ష్మయ్యలను ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయాగౌడ్, కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, భూపతి రెడ్డి, శివారెడ్డి, సాయిరెడ్డి తదితరులులున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



బాన్సువాడ : బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌ను మంగళవారం మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాష్, మాజీ సర్పంచి భూనేకర్ జ్యోతి ఘనంగా సన్మానించారు. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన కాసుల బాల్‌రాజ్‌కు అభినందనలు తెలిపారు. నాయకులు అయ్యాల ఆనంద్, నగేష్, మల్లికార్జున్, పండరిగౌడ్, గంగప్ప తదితరులున్నారు.

అధికారులకు రాఖీలు



కామారెడ్డి అర్బన్ : ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్‌వో, తహసీల్దార్, లీగల్ సర్వీసెస్ అథారిటీ, మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి రాఖీలు కట్టి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బ్రహ్మకుమారీలు సంతోషిణి, గంగ తదితరులున్నారు.

మొక్కలు నాటిన ఎల్ఐసీ అధికారులు



కామారెడ్డి అర్బన్ : ఎల్ఐసీ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎల్ఐసీ కామారెడ్డి బ్రాంచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కృష్ణమోహన్, ఏబీఎం హిమాన్ష్ చౌహన్, క్లియా అధ్యక్షుడు వి రాజారెడ్డి, ప్రతినిధులు మధుసూదన్‌రావు, ఎం సంతోష్, కుసుమ బాలకిషన్, టి.మోహన్, లియాఫీ అధ్యక్ష, కార్యదర్శులు భగవంత్‌రెడ్డి, నారాయణరావు, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.సంపత్, కాసాల అనిల్‌కుమార్ ఉన్నారు.

గ్రామ కమిటీల ఎన్నిక



నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ప్రదీప్ తెలిపారు. రానున్న జీపీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నేపథ్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకుంటునామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారు అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా గ్రామ కమిటీలు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, గున్కుల్ గ్రామ కమిటి అధ్యక్షుడు కొరమండల్ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీవో మధు తెలిపారు.

బిచ్కుందలో..

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని అన్ని జీపీల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై ఆడిట్ చేశామని, బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గోపాల్ తెలిపారు.

దండోరాకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రామారెడ్డి : సికింద్రాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ఎమ్మార్పీఎస్ విజయ దండోరా ర్యాలీ మహోత్సవానికి మంగళవారం ఎమ్మార్పీఎస్ రామారెడ్డి మండల నాయకులు తరలి వెళ్లారు.కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్తల్ల యాదగిరి, రామారెడ్డి మండల అధ్యక్షుడు రాజ నరసయ్య, మహిళ అధ్యక్షురాలు బాణాపురం లావణ్య పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌కు వెళ్లారు. ఎస్సీ వర్గీకరణను సాధించి తిరిగి వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు హైదరాబాద్‌కు వెళ్లినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గంగారెడ్డి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని నందివాడలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా చిట్టెపు గంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ నరెందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి షౌకత్‌అలీ, మాజీ ఎంపీటీసీ జలందర్‌రెడ్డి తదితరులున్నారు.

కార్యదర్శులకు ఓటరు జాబితాపై అవగాహన

బిచ్కుంద(జుక్కల్) : జీపీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాపై కార్యదర్శులకు మంగళవారం ఎంపీడీవో గోపాల్,ఎంపీవో అబ్బాగౌడ్ అవగాహన కల్పించారు. 18 ఏళ్ల నిండినప్రతిఒక్కరూ జాబితాలో ఉండేట్లుగా చూడాలన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ ఉన్నత పాఠశాలతో పాటు రాజకాన్ పేటలో మంగళవారం కామారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారుతి,హెచ్‌ఎంలు దేవేందర్ రావు, దేవిచంద్, లయన్స్ హరికృష్ణ, సంతోష్ ఉపాధ్యాయులు ఉన్నారు. మండలంలోని ఘన్ పూర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. టీచర్ మంజుల, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం ఎన్నిక


నారాయణ


సురేందర్

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్ మండల పీఆర్టీయూ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ తెలిపారు. పీఆర్టీ యూ మండల అధ్యక్షుడిగా కలకొండ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గుమస్తా సురేందర్, అసోసియేటెడ్ ప్రసిడెంట్‌గా అజయ్‌కుమార్, వైస్ ప్రసిడెంట్‌గా నిర్మల, కార్యదర్శిగా రాజు ఎన్నుకున్నారు.